జగనన్న పాలనలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అనంతబాబు

దేవీపట్నం: ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్న ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ (బాబు) అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫజుల్లాబాద్‌లో ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మునుపెన్నడూ లేని విధంగా ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి, సంక్షేమం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిందన్నారు. నియోజకవర్గంలో దాదాపు 20 వేల మంది గిరిజనులకు కొండపోడు పట్టాలు అందించి తక్షణమే రైతు భరోసా అందించమన్నారు. చంద్రబాబు మరోసారి అబద్ధపు హామీలతో ప్రజలను మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రజలు ఎవరూ నమ్మవద్దన్నారు. రానున్న కాలంలో మరింత సంక్షేమం, అభివృద్ధి పొందేందుకు జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థిని నాగులపల్లి ధనలక్ష్మి, ఎంపీ అభ్యర్థిని గుమ్మా తనూజారాణిని గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

సంక్షేమ పథకాల అమలుపై ఆంక్షలు తగదు


రేగం మత్స్యలింగం

అరకులోయ రూరల్: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుపై ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించడం తగదని అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం అన్నారు. తెలంగాణలో యధావిధిగా పథకాలకు అనుమతులిచ్చి ఏపీలో రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, జగనన్న విద్యా దీవెన తదితర పథకాలను అడ్డుకోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడతారన్నారు. విధించిన ఆంక్షలు తక్షణం ఎత్తివేసి యధావిధిగా లబ్ధిదారులకు పథకాలు అందేలా చూడాలని కోరారు.

ముగిసిన అమ్మవారి జాతర


ఆకట్టుకున్న వేషధారణ

చింతపల్లిరూరల్: మండల కేంద్రంలోని ముత్యాలమ్మ తల్లి జాతర బుధవారంతో ముగిసింది. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సుర్లవంశీయులు అమ్మవారి ఘటాలను భారీ ఊరేగింపుగా తీసుకెళ్లి యధాస్థానంలో ఉంచడంతో జాతర ముగిసింది. ఊరేగింపులో వేషధారణ ఆకట్టుకుంది. భక్తులు రవి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ అన్నసమా రాధనకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ప్రసాదాన్ని స్వీకరించినట్టు ఉత్సవ కమిటీ ప్రతినిధులు వినాయకరావు, బేతాళుడు, వీరెంద్ర, గిరి, రమణమూర్తి, రమేష్, నాగేశ్వరరావు, ముత్యాలరావు, తిరుపతిరావు చెప్పారు.

సీపీఎం నేతల ప్రచారం

ముంచంగిపుట్టు: మండలంలోని కిలగాడ పంచాయతీ మల్కరిపుట్టు, లక్ష్మీపురం వారపు సంతల్లో సీపీఎం నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియా కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు అప్పలనర్స,గంగాధర్‌స్వామికి మద్దతు ఇవ్వాలని నేతలు త్రినాథ్, శ్రీను ,భీమరాజు తదితరులు కోరారు.

జగనన్నకు రుణపడి ఉంటాం


సమావేశంలో మున్నూరు కాపు సంఘం నేతలు

ఎటపాక: మున్నూరు కాపులను బీసీల్లో చేర్చిన ఘనత సీఎం జగన్ మోహన్‌రెడ్డిదేనని రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి, ఎంపీ అభ్యర్థి తనూజారాణికి తమ పూర్తి మద్దతు తెలియజేస్తామని చింతూరు డివిజన్ కాపు సంఘం నేత ఆకుశెట్టి ఉమా శంకర్ నాయుడు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సంఘం నాయకులు బుధవారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో మున్నూరు కాపులకు బీసీ సర్టిఫికెట్ చిన్నారులు చదువులకు దూరమయ్యారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత విలీన మండలాలైన చింతూరు, కూనవరం, వీఆర్ పురం, ఎటపాక మండలాల్లోని మున్నూరు కాపులకు బీసీలో చేర్చి న్యాయం చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో తామంతా కుటుంబాల సైతం వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి, ఎంపీ అభ్యర్థి తనూజారాణికి గెలిపిస్తామన్నారు. మున్నూరు కాపులతో పాటు అన్ని వర్గాల వారితో వైఎస్సార్‌సీపీ గెలుపునకు కృషి చేస్తామన్నారు.

ఉపాధ్యాయుడి మృతికి సంతాపం


నివాళులర్పిస్తున్న అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం, నాయకులు

హుకుంపేట: మండలంలోని బాకురు పంచాయతీ కొర్లగెడ్డ గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు భైరగ మజ్జి అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం, నాయకులతో కలిసి గ్రామానికి వెళ్లి టీచర్ మజ్జి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబాన్ని ఓదార్చారు..కష్టా, నష్టాల్లో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీ యువజన విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి వినయ్, నాయకులు సదాశివరాజు పాల్గొన్నారు.

మద్యం మత్తులో గడ్డి మందు తాగి వ్యక్తి మృతి

రాజవొమ్మంగి : జడ్డంగి గ్రామానికి చెందిన వేమగిరి రాజేష్ (31) గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మరణించినట్టు జడ్డంగి ఎస్‌ఐ రఘునాథరావు బుధవారం తెలిపారు. ఎస్‌ఐ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఈనెల 7వ తేదీ రాత్రి మద్యం సేవించిన రాజేష్ మత్తులో ఉండగా దాహం వేయడంతో ఇంట్లోని సీసాలోని గడ్డి మందును తాగునీరు అనుకొని తాగాడు. దీంతో అస్వస్థతకు గురైన రాజేష్‌ను కుటుంబీకులు స్థానిక పీహెచ్‌సీకి తరలించగా, అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం కాకినాడ జీజీహెచ్‌కు సిఫార్సు చేశారు. అతని పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. రాజేష్‌కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అనారోగ్యంతో ఏఎస్‌ఐ మృతి

చింతూరు: స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏఎస్‌ఐగా పనిచేస్తున్న నోవా కుశలన్నదొర(58) అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు. పక్షవాతానికి గురికావడంతో కాకినాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతిచెందినట్లు ఎస్‌ఐ శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మృతికి పోలీసు అధికారులు, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

మృతుడి కుటుంబానికి చేయూత


సరకులు ఇస్తున్న దాతలు

ముంచంగిపుట్టు: వనుగుమ్మ పంచాయతీ కిరంబో గ్రామానికి చెందిన పాంగి సుఖదేవ్ గత నెల పిడుగుపాటు గురై మృతి చెందాడు. అతని కుటుంబానికి బుధవారం వనుగుమ్మ పంచాయతీ యూత్ ఫర్ సేవ్ ఫౌండేషన్ ప్రతినిధులు హరిచంద్రుడు, లక్ష్మణ్ తదితరుల ఆర్థిక సాయంతో బియ్యం, నిత్యావసర సరకులను అందజేశారు. ఉపసర్పంచ్ సీతారాం, రామ్మూర్తి, త్రినాథ్, చంద్రశేఖర్, సుభాన్, దోయితారి, దేవ, లొబ్బో, కృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.



